# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 03 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 10




ఖమ్మంలో సినీనటి కృతిశెట్టి సందడి

## 'చెన్నై షాపింగ్ మాల్' ప్రారంభం

- మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ఆరంభం
- సందడి చేసిన జబర్దస్త్ టీమ్
- సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండవ బ్రాంచ్ ప్రారంభం
- భారీగా తరలివచ్చిన అభిమానులు

2 లో











# తుమ్మల ఇంటికి పొంగులేటి

## – కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానం



**ఖమ్మం, సెప్టెంబర్ 2(మనం బ్యూరో):** సీనియర్ రాజకీయవేత్త తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఖమ్మంలోని తుమ్మల ఇంటికి పొంగులేటి శనివారం వెళ్లారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత వీరిద్దరూ కలుసుకున్నారు. ఇద్దరూ ఆత్మీయంగా హత్తుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నా తుమ్మల ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేశారని, ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని కొనియాడారు. ఇప్పటికే తుమ్మలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలిశారని తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ పద్ధతి ఉందని విమర్శించారు. పొమ్మనకుండా పొగపెడతారని దుయ్యబట్టారు. తనకు చేసిన విధంగానే తుమ్మలను కూడా అవమానాలకు గురి చేశారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ను వీడిన తర్వాత కాంగ్రెస పార్టీలో చేరే ముందు తాను తన అనుచరులు, మద్దతుతారులతో చర్చించానని వారందరి సూచనల మేరకే కాంగ్రెస్ లో చేరానని పొంగులేటి చెప్పారు. తుమ్మల కూడా వారి అనుచరులతో మాట్లాడి, ఆయన నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలిపారు.

**కార్యకర్తలతో చర్చించాక నిర్ణయం : తుమ్మల**

జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుచరులతో, కార్యకర్తలతో చర్చించాక నిర్ణయం తీసుకుంటానని మాజీ ఎంఎల్ఏ తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను కలిసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాలను జిల్లాలో పారించాక రాజకీయాలను విడనాడతానని, అప్పటి వరకు రాజకీయాల్లో ఉంటానని, తప్పకుండా పోటీ చేస్తానని తెలిపారు.

# ఆ నలుగురికి...దక్కని ప్రాధాన్యత

- బిఆర్ఎస్ లో మిగిలేది వారేనా....?
- ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వని కేసీఆర్
- వలస నాయకులకు ఇచ్చిన గౌరవం పార్టీ పునాది నుండి పాటుపడ్డ కార్యకర్తలకు లేదు
- అసంతృప్తిలో ఉద్యమకారులు
- టిఆర్ఎస్ పార్టీలో కొనసాగేది ఎవరు....!



**భద్రాచలం,సెప్టెంబర్ 1( మనం న్యూస్):** చివరివరకు మనకు నలుగురు తోడుండాలి అనేది పెద్దల సామెత. కథగా ఒక సినిమా కూడా తెరకెక్కింది. ఆ సామెత సినిమాకే కాదు, నేటి రాజకీయ పార్టీలకు కూడా వర్తిస్తుంది అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే తెలంగాణ ఉద్యమం కేసిఆర్ చేపట్టిన మలి దశకంలో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కెసిఆర్ సారథ్యంలో పనిచేసేందుకు రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు ,తెలంగాణ వాదులు ఎవరు కూడా ముందుకు రాలేదు. కెసిఆర్ నాయకత్వాన్ని భద్రాచలంలో నమ్మిన వ్యక్తులు 'ఆ నలుగురే'. తెలంగాణ రాష్ట్ర సిద్ధి కోసం కేసిఆర్ తో నడిచేందుకు సాహసం చేసిన' ఆ నలుగురు' వ్యక్తులే భద్రాచలం కేంద్రంగా 2లో..

# ముమ్మరంగా జరుగుతున్న గృహలక్ష్మి దరఖాస్తులు విచారణ

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- జిల్లాలో 86,773 దరఖాస్తులు



వివరాలు 2లో..

# ఓటర్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

-ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

-ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

-కలెక్టర్ విపి గౌతమ్

వివరాలు 2లో..

# ఓటర్ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

## కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 2(మనం బ్యూరో) :** రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫిజికల్ గా వచ్చే ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేయాలని, దరఖాస్తులను సంబంధిత తహసీల్దారులు బూత్ స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు కేటాయిస్తూ మూడు రోజులలో క్షేత్రస్థాయి విచారణ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.
శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి నూతన జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సమయంలో గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల జాబితా సమర్పించాలని అన్నారు. ఓటర్ నమోదు దరఖాస్తులపై ప్రతిరోజు నివేదిక అందించాలని, ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసేందుకు అవసరమైన మేర ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్లలో యువ ఓటర్ల నమోదు పై దృష్టి సారించి, వారి నిష్పత్తి పై సమాచారం అందించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర జనాభా, ఓటర్ నిష్పత్తి, లింగ నిష్పత్తి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, జెడ్పి సిఇఓ అప్పారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

- మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ఆరంభం
- ఖమ్మంలో సందడి చేసిన సినీనటి కృతిశెట్టి, జబర్దస్త్ టీమ్
- సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండవ బ్రాంచ్ ప్రారంభం
- భారీగా తరలివచ్చిన అభిమానులు





**ఖమ్మం, సెప్టెంబర్ 2(మనం న్యూస్:** ఖమ్మంలో అదునాతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకున్న 'ది చెన్నై షాపింగ్ మాల్ శనివారం ప్రారంభమైంది. ఖమ్మంలోని బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్ ను ప్రముఖ సినీనటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి అజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రారంభ వేడుకలో షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి జనార్దన్ రెడ్డి, మర్రి వెంకటరెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మర్రి జమునా రెడ్డి, మర్రి మధుమతి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు, ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, జ్యూయాలరీ, పలు వస్త్ర అభరణాల విభాగాలను ప్రారంభించారు. సినీనటి కృతిశెట్టి మాట్లాడుతూ... చెన్నై షాపింగ్ మాల్ ది బెస్ట్ షాపింగ్ మాల్. నాణ్యత, నమ్మకం గల చెన్నై షాపింగ్ మాల్ ను ఆదరించండి, తక్కువ ధరలకే వస్త్ర, అభరణాలను పొందండి. ఖమ్మంలో రెండవ బ్రాంచ్, రాష్ట్రంలో 17వ షోరూం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని షోరూంలో కంటే నమ్మకమైన, నాణ్యమైన, సరసమైన ధరలకు లభించే వస్త్ర, అభరణాలు చెన్నై షాపింగ్ మాల్ లోనే లభిస్తాయని తెలిపారు. మీ ఇంట జరిగే వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు 'చెన్నై షాపింగ్ మాల్ లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మీ ఆదరభిమానాలు ఎల్లకాలం ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, అందుకు మీ ప్రేమ ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కృతిశెట్టి నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శించారు. బంగారు, వెండి అభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. ఖమ్మంకు సినీనటి కృతిశెట్టి రావడంతో అభిమానులు భారీగా తరలివచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకారుల నృత్యాలు, జబర్దస్త్ టీం హాస్యవల్లరి అభిమానులను ఆకట్టుకున్నాయి. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. జబర్దస్త్ టీం శివారెడ్డి, ముక్కు అవినాష్, అదిరే అభి, యాంకర్ మృదుల, తాగుబోతు రాజమౌళిల హాస్యవల్లరి అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలు పాటించాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 2(మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీఓ లతో క్రమబద్ధీకరణ పై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాల సేవాకాలం పూర్తిచేసుకుని, వారి పనితీరు ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 460 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉండగా, 302 మంది నాలుగు సంవత్సరాల సేవాకాలం పూర్తి చేసిన వారు ఉన్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నేతృత్వంలో, జిల్లా అటవీ అధికారి, పోలీస్ అధికారితో కూడిన కమిటీ విచారణ చేసి, ఇచ్చిన నివేదిక మేరకు క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంటుందని అన్నారు. నివేదికలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర, ఎంత ప్రగతి సాధించారు, గ్రామాల్లో రోడ్ల పరిశుభ్రత, మొక్కల పెంపకం, నర్సరీల నిర్వహణ, ఆస్తి పన్నుల వసూలు, చెత్త సేకరణ, పది శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగం, జనన, మరణ ధ్రువీకరణల జారీ, పల్లె ప్రగతిలో చేపట్టిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని వంద మార్కులు కేటాయించినట్లు ఆయన అన్నారు. ఆయా అంశాలు, వారి ప్రగతి ద్వారా సాధించిన మార్కుల ఆధారంగా క్రమబద్ధీకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, ఎంపిడివోలు, ఎంపీఓ లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా జరుగుతున్న గృహాలక్ష్మి దరఖాస్తులు విచారణ

## – జిల్లాలో 86,773 దరఖాస్తులు : కలెక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02 (మనం ప్రతినిధి):** గృహాలక్ష్మి దరఖాస్తులు విచారణ ప్రక్రియముమ్మరంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. గృహాలక్ష్మి దరఖాస్తులు విచారణ ప్రక్రియపై కలెక్టర్ శనివారం ఒక ప్రకటన జారీ చేశారు.గృహలక్ష్మి దరఖాస్తుదారుల వద్దకు ప్రభుత్వ సిబ్బంది వెళ్లి పరిశీలన చేస్తున్నారని చెప్పారు. స్థలాల పరిశీలన, వివరాల సేకరణ జిల్లాలో సొంతింటి కోసం 86,773 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం 3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చినట్లు చెప్పారు. పథకానికి గత నెలలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించామని చెప్పారు. వచ్చిన దరఖాస్తులు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా అధికారులు గ్రామాలు, పట్టణాల్లో క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, మున్సిపాలిటీల పరిధిలో అధికారులు, సిబ్బంది నేరుగా దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్థలాలను పరిశీలిస్తున్నారన్నారు. దరఖాస్తుకు జత చేసిన ఆధారాల వారీగా వివరాలు సేకరిస్తున్నారని, దరఖాస్తు దారులు విచారణ టీములకు ఆధారాలు చూపాలని చెప్పారు. విచారణ ప్రక్రియను ఆర్డీఓ లు తనిఖీ చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

# ఆ నలుగురికీ దక్కని ప్రాధాన్యత..

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమాల్లో పాల్గొన్నారు. అలా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలగా గుర్తింపు పొందిన వారిలో నరసింహమూర్తి, బొట్టు సాయి, వర్ధన్ ,కనకాచారి.. ఈ నలుగురు భద్రాచలంలో కేసీఆర్ సారథ్యంలో పనిచేసేందుకు మొట్టమొదటి కాలు కదిపిన వ్యక్తులు. తెలంగాణ ఉద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారు. భద్రాచలం పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో కూడా వీరి పాత్ర చాలా కీలకం. వెంటనే ఎన్నికలు రావడం టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కేసిఆర్ ముఖ్యమంత్రి కావటం చకచగా జరిగిపోయాయి. ఇంకేముంది వలస నాయకులతో పార్టీ కళకళలాడింది. 2018లో జరిగిన ఎన్నికల్లో ఉద్యమంలో పాల్గొన్న వారి కంటే వలస నాయకులకు ఎమ్మెల్యే టికెట్లిచ్చి రెండవసారి ముఖ్యమంత్రి అయిన కేసిఆర్ తెలంగాణ ఉద్యమం కోసం పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసి వేల మంది జైలు జీవితాన్ని గడిపారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులు ఎంతో దోహదం చేశారు. కేసిఆర్ అలాంటి వారందరిని పక్కనపెట్టి. అధికారం కోసమే వలస నాయకులను కెసిఆర్ ప్రోత్సహించారని, తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన కుటుంబాలను కూడా కనీసం పరామర్శించలేదని తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం పట్టణానికి చెందిన నరసింహమూర్తి, బొట్టు సాయి, వర్ధన్, కనకాచారికి నేడు ఆ పార్టీలో ఎలాంటి సముచిత స్థానం లేదని చెప్పాల్సిన పరిస్థితి. ఆ నలుగురు పార్టీలో కొనసాగుతున్నప్పటికీ మండల,నియోజకవర్గ ,జిల్లా ,రాష్ట్ర నాయకులు ఎవరు వీని పట్టించుకున్న దాఖలాలు లేవు అని తెలంగాణ వాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే వీరి వద్ద ఆర్థిక బలం లేదు. పార్టీలు మారే నాయకులకు ఇచ్చే గౌరవం మొదట్నుంచి కెసిఆర్ పై ఉన్న అభిమానంతో ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీలోనే కొనసాగుతున్న వీరిపై ఇప్పుడున్న నాయకులకు చులకన భావం ఉందని, కారణం ఆర్థిక బలం లేకపోవడం సామాజిక వర్గం కూడా అందుకు ప్రతికూల అంశాలుగా మిగిలాయని ప్రజలు, ఉద్యమకారులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఒక్క భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కాకుండానే, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న పరిస్థితి అని ఉద్యమకారులు భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోతే మళ్లీ వలస నాయకులు వివిధ పార్టీలో చేరటం ఖాయమని, చివరకు కేసీఆర్ తో ఉండేది ఉద్యమకారులే అని ప్రజలు ,రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ మేనేజర్‌కు బిజెపి వినతి

**పాల్వంచ, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** పాల్వంచ లోని అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ కు బిజెపి నాయకులు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాల్వంచ మున్సిపాలిటీ పరిధి లోని చాలా కాల నీల్లో మురికి కాలువలు ఈ మధ్య కాలం లో కురిసిన వర్షాలకు పూర్తిగా మట్టి తోటి పూడకపోయాయని, కాలువల రెండు వైపులా మొక్కలు మొలసి అసలు కొన్ని చోట్ల కనిపించడం లేదని అన్నారు. పాల్వంచ లో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్వంచ ప్రధాన రహదారి పై మార్కెట్ ఏరియాలో తప్ప పాల్వంచ లోని చాల కాలనీలలో పారిశుధ్య పనులు చెయ్యడం లేదు అని అన్నారు. వర్షాలు వచ్చి పోయిన కారణంగా కాలువలు నిండి బజారులలో చెట్లు పెరిగి పాల్వంచ స్లమ్ ఏరియాల్లో విపరీతంగా దోమలు పందులు తిరుగుతున్న ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోవడం లేదన్నారు. బ్లీచింగ్ చల్లడం లేదని, దోమల మందు పిచికారి చేయడం లేదని అన్నారు. ప్రతి ఏరియాలో శుభ్రత లోపించి కాలువలు మట్టితో నిండి ఇండ్ల లో వాడే నీరు రోడ్ల పై చేరి ఇబ్బందికరంగా మారుతున్నాయని, తక్షణమే పాల్వంచ లోని ముఖ్యంగా పేద మధ్యతరగతి నివసించే ప్రాంతాల లోని మురికి కాలువలు శుభ్రం చేసి చుట్టుపక్కల మొలసిన చెట్ల ను శుభ్ర పరచి అన్ని ప్రాంతాల లో బ్లీచింగ్ వెయ్యాలని కోరారు. పాల్వంచ దమ్మపేట సెంటర్ నుండి శ్రీనివాస కాలనీ వెళ్లే రహదారి పై దుబ్బ ఉండటం తో నిత్యం బైక్ లపై తిరిగే ప్రజలు ముందు లారీ కానీ బస్సు కానీ వెళ్ళితే దుబ్బ మొత్తం లెగిసి ద్విచక్ర వాహనదారుల కండ్లలో పడి ప్రమాదాలు కూడ జరుగుతున్నాయని, ఇదే సమస్య కేటీపీస్ రోడ్డు లో కూడ ఉందని అన్నారు. పాల్వంచ మున్సిపల్ వారు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన రోడ్లు శుభ్రం చేసే వాహనం ఎప్పుడో ఒక్క సారి తప్ప రోడ్లు శుభ్రానికి వాడటం



లేదని తెలిపారు. అ లాగే పారిశుధ్య సిబ్బందిని కూడా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మనుపురి ప్రభాకర్ ,ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్ , బీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్ ,ఎస్సి మోర్చ రాష్ట్ర కమిటీ సభ్యులు కటికల రంజిత్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,పాపావత్ నరేందర్ ,బియ్యని విజయ్ కుమార్ ,ప్రదీప్ లు పాల్గొన్నారు.

# అవకాశవాద టిఆర్ఎస్ ను, మతోన్మాద బిజెపిని ఓడించండిః సిపిఎం

**భద్రాచలం, సెప్టెంబరు 2(మనం న్యూస్)ః** అవకాశవాదానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న టిఆర్ఎస్ పార్టీని, మతోన్మాద బిజెపిని ఓడించాలని,సిపిఎం ను గెలిపించాలని సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ కారం పుల్లయ్యలు పిలుపునిచ్చారు. స్థానిక చంద్రరావు భవన్లో ఎన్ లీలావతి అధ్యక్షతన జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాద పోకడలు పెరిగాయని, మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువచ్చి భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. దేశంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు తీవ్రతరం అయ్యాయని విమర్శించారు. ధరలు పెరుగుదల,నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతున్నదని, కేవలం దేశ ప్రధాని నరేంద్ర మోడీ వ్యక్తిగత ఇమేజ్ను పెంచుకునే పనిలో భాగంగా బిజెపి విధానాలు ఉన్నాయని అన్నారు. ప్రజాప్రయోజనాలను పరిరక్షించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అందుకే ఈనెల1వ తేదీ నుండి 7వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్ని మండల,పట్టణ కేంద్రాలలో, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం కేంద్ర కమిటీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, అవకాశవాద రాజకీయాలకు కోరుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపటంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. పునాది



వర్గాలను అన్యాయానికి గురిచేస్తున్నదని అన్నారు. పోడు భూముల పట్టాల పేరుతో గిరిజనులను మోసం చేసిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగ,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, వెంకట రామారావు, డి లక్ష్మి , జి.జ్యోతి, నాగరాజు, ఎస్ డి ఫిరోజ్, భూపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**భద్రాచలం,**

**సెప్టెంబర్ 2 (మనం న్యూస్ )ః**



భద్రాచలం ప్రాథమికంగా ఎదుర్కొనే సమస్య వరదలని, అందుకే కరకట్టను పూర్తి చేసి భద్రాచలం పట్టణ ప్రముఖులకు, యాత్రికులకు ఇబ్బంది కలుగకుండా చేయాలని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు ,కరకట్ట రైతు సంఘం కన్వీనర్ దమయంతి కోరారు. వివిధ కళాశాలలు కూడా కరకట్ట లేక మునిగిపోతున్నాయని, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భద్రాచలం రామాలయ అభివృద్ధికి కావలసిన నిధులు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందని 'రామ భక్తులు ఎంతో ఎదురుచూశారని, వెంటనే విడుదల చేయాలన్నారు. చంద్రుగొండ, ఎర్రగుంట, పాల్వంచ డివైడర్స్ కట్టి పూలమొక్కలు వేసి ఎంతో అందంగా తయారు చేశారని, భద్రాచల రామాయలం ప్రాముఖ్యతను బట్టి అయినా భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయాలని కోరారు. కృష్ణసాగర్ దగ్గర ఉన్న రైల్వే స్టేషన్ సరిగ్గా లైటింగ్ అమర్చి అక్కడికి వెళ్లడానికి సరైన మార్గం కొంత రిపేరు చేసినట్లు అయితే 45 కీ.మీ ప్రయాణం తగ్గి 15 కీ.మి.లతో సౌకర్యంగా భద్రాచలం రావచ్చని తెలిపారు. చాలామంది రామభక్తులైన స్త్రీలకు వృద్ధులకు కొత్తగూడెం నుండి భద్రాచలం రావడానికి చాలా కష్టంగా ఉందని, పైన తెలిపిన అంశాన్ని పరిశీలించి పూర్తి చేయాలని కోరారు.

## ఆల్ పెన్షనర్స్ తో ఎస్ బి ఐ మేనేజర్ ఆత్మీయ సమ్మేళనం



**భద్రాచలం, సెప్టెంబర్ 2( మనం న్యూస్) ః**

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శనివారం భద్రాచలంలోని ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ చారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ఆల్ పెన్షనర్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావుకు పుష్పగుచ్చం అందించారు. అనంతరం ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎల్‌బివివిబిఎన్ చారి ని పెన్షనర్లు శాలువాలతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ముందుగా ఎస్ బి ఐ మేనేజరు మాట్లాడుతూ పెన్షనర్లకు ఒక్కటి లేదా రెండు రోజుల్లోనే రుణాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షనర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్,మంగయ్య కోశాధికారి డి కృష్ణమూర్తి. రాజబాబు. సుబ్బయ్య చౌదరి. టి శివ్ర పసాద్. ఐ బాబురావు. మాదిరెడ్డి రామ్మోహనరావు. రాంబాబు. ఏటా కాని సత్యనారాయణ. కిషన్ రావు. దాసు. అక్కయ్య. నిర్మలానందం. తదితరులు మరియు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వెయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు..

### పూలమాలవేసి నివాళులర్పించిన ఎడవల్లి కృష్ణ..



**పాల్వంచ, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** పాల్వంచ బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ విగ్రహానికి టిపీసీసీ, జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎంపీగా కేంద్రమంత్రిగా ఎన్నో సేవలందించినటువంటి మహానాయకుడని కొనియాడారు. కార్యకర్తలంతా ఐక్యమత్యంతో పని చేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఎస్ ఏ జలీల్ , మైనారిటీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, ఓ బి సి పట్టణ అధ్యక్షులు చారి, యర్రంశెట్టి ముత్తయ్య,వీరయ్య చౌదరి, శెట్టిపల్లి వెంకట్,చంద్రగిరి సత్యనారాయణ,వెంకట్ రెడ్డి, గుణ,సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ వర్ధంతి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్)ః** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల గుండెల్లో ఓ సుస్థిరస్థానాన్ని పదిలపరుచుకొని చెరగని ముద్రగా చిరస్థాయిగా నిలిచిన ప్రియతమ నేత వైఎస్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో వైఎస్ చిత్రపటానికి మాజీ జడ్పీటీసీబట్టా విజయ్ గాంధీ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, భోగాల శ్రీనివాసరెడ్డి, తెల్లం నరేష్, ఉబ్బా వేణు, మండల టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, దారం వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, గుండెబోయిన వెంకన్న పలువురు సర్పంచులు తాటి వీరాంజనేయులు-పాయం వెంకటేశ్వర్లు-శర్వా వెంకటేశ్వర్లు పోలుకొండ ప్రభాకర్-నాగమురళి-ఆటో శ్రీను-యాకుబ్ పాషాయూత్ కాంగ్రెస్..నిమ్మల హరీష్ యాదవ్-సత్తిపండు షకీల్ ముర్రం రాంబాబు-కుంజా ప్రవీణ్-ఐఎన్టీయూసీ-ఎస్సీ.. ఎస్టీ. బి.సి..మైనారిటీ సంఘాల ప్రతినిధులు-గ్రామ పెద్దలు-వైయస్సార్ అభిమానులు-రైతులు-కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపిన వగ్గెల పూజ



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 02(మనం న్యూస్)ః** అశ్వారావుపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఏఎన్ఎంల నిరవధిక సమ్మెకు అశ్వారావుపేట కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ సభ్యురాలు వగ్గేల పూజ మద్దతు తెలిపారు. ఏఎన్ఎం ల సమస్యలు తెలుసుకొని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఉద్యోగుల అధ్యక్షురాలు రేవతి, నియోజకవర్గ, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుగినేపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### – రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ శివ ప్రసాద్

**పినపాక, సెప్టెంబర్ 02(మనం న్యూస్ ):** దుగినేపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సంస్థ సహకారంతో మహా రక్తదాన శిబిరాన్ని దుగినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక సీఐ శివ ప్రసాద్, ఎస్సై నాగుల్ మీరా ఖాన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో సేకరించగా సుమారు వందమందికి పైగా యువకులు రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషి రక్తాన్ని దానం చేయడం తమ కర్తవ్యంగా భావించాలన్నారు. ప్రతి 3 నెలల నుండి 6 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల అవతల వారి ప్రాణాలను కాపాడడమే కాకుండా దాత కూడా మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు. రక్తదానం యొక్క ఆవశ్యకతను, యువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. రక్తదానం చేసిన యువతను ఆయన అభినందించారు. యువత రక్తదానానికి ముందుకు రావడం ఆనందకర విషయమని చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సాయి ప్రకాష్ అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 45 సార్లు రక్తదానం చేసిన బిల్లం ప్రసాదరావు, 25సార్లకు పైగా రక్తదానం చేసిన గద్దల సాయిబాబు కు యూత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రక్తదానం చేసిన యువతకు స్థానిక యూత్ ఆధ్వర్యంలో పండ్లు, పండ్ల రసాలు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దుగినేపల్లి యూత్ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 02(మనం న్యూస్ ):** జనసేన అధినేత, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. చిలకల గండి, ముత్యాలమ్మ గుడి వద్ద రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయాలని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గం లోని 5 మండలాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు రిజిస్టర్ చేసికోవాలనే, నినాదంతో జనసేన పార్టీ నుంచి ప్రచార రథాలు ఐదు మండలాల్లో ఐదు వాహనాలను, వారం రోజులపాటు ప్రచారం నిమిత్తం ప్రారంభించారు. వినాయకపురంలో జనసేన జెండా దిమ్మ ఆవిష్కరణ అనంతరం, అశ్వారావుపేట పట్టణం లో పాదయాత్ర చేసి కేక్ కటింగ్ చేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...అశ్వారావుపేట మండలంలో నలుమూలల ప్రతి గ్రామం నుంచి వచ్చిన జనసైనికులకు వీర మహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డేగల రామ చంద్ర రావు, అశ్వారావుపేట మండల జనసేన అధ్యక్షులు ఇస్లావత్ వినోద్ కుమార్, నాయకులు దామర అయ్యప్ప, బాబీ, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 02(మనం న్యూస్ ):** మండలంలోని పేరాయిగూడెం గ్రామపంచాయతీ నందు గల అంగన్వాడి కేంద్రం నందు గర్భిణీలకు పౌష్టికాహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు, పౌష్టికాహారం అందాంచాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం అన్నీ రకాల సదుపాయాలను కల్పిస్తుందని వాటిలో భాగంగానే బాలమృతం,కోడి గుడ్లు,పాలు, చిరు ధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందని తెలి పారు. ఎక్కువగా ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్లను తీసుకోవాలని శరీరానికి కావలసిన ఐరాన్, ప్రోటీన్స్ గల ఆహారాన్ని తీసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్స్ చెప్పేది జాగ్రత్తగా పాటిస్తే మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మనివచ్చిని అయన తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సిబ్బంది ఎంపీపీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సిడీపీవో రోజారాని, సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## స్పందన కుటుంబాన్ని పరామర్శించిన రేగా సుధారాణి..



**కరకగూడెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ తిప్పని శ్రీను కుమార్తె స్పందన(17) సంవత్సరాలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతిచెందడంతో ఎంఎల్ఏ రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏ సి ఎం ఓ, డివై ఏ సి ఎం లను సన్మానించిన మాలమహానాడు నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02 (మనం ప్రతినిధి) : సింగరేణి కాలరీస్ మెయిన్ హాస్పిటల్ అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (ఏ సి ఎం ఓ) గా నూతన భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విక్టర్ వందనంను మరియు డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (డి వై. సి ఎం ఓ)గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సునీలను మాలమహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు.శనివారం మాలమహానాడు రాష్ట్ర నాయకుడు ఎస్. మధుసూదన్ రావు (చిన్ని) ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో కలుసుకొని శాలువాలు కప్పి, మొక్కలను బాహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు డాక్టర్ విక్టర్ వందనం మరియు, డాక్టర్ సునీల కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు అందించిన వైద్య సేవలను కొనియాడారు. ఉద్యోగోన్నతులు పొందిన వీరు భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు అందించి, కార్మికుల , ఉద్యోగులఅభిమానాన్ని పొంది ఉత్తమ వైద్య అధికారులుగా పేరుగాంచాలని ఆకాంక్షించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములై, ఇంకా ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకుడు కేడెం మనీష్ విక్టర్, ఎస్సీ. ఎస్టీ .బీసీ.సంఘం నాయకులు, మరియు టి బి జి కె ఎస్ కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ జె. శ్రీనివాస్, టి బి జి కే ఎస్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సి.హెచ్. జాన్సన్ సుధాకర్, రాష్ట్ర మాలమహానాడు సహాయ కార్యదర్శి కూరపాటి రవీందర్, మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా మాలమహానాడు ప్రధాన కార్యదర్శి పనికెల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు ఎస్ నాగేందర్ (బుస్సి ), మరియపూడి సుజాత, సబ్బారావు కృష్ణ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.





## నూతన ముత్యాలమ్మ గుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రేగా సుధారాణి



**కరకగూడెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని మోతె గ్రామంలో నిర్మించినటువంటి ముత్యాలమ్మ గుడి ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ముత్యాలమ్మ దయవలన పంటలు బాగా పండి ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అనుకోరారు. వీరితో పాటు కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులుపాల్గొన్నారు.

# పినపాక మండలంలో క్రైస్తవుల మహాసభ విజయవంతం

**పినపాక, సెప్టెంబర్ 02(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, మణుగూరు, కరకగూడెం, అశ్వాపురం నాలుగు మండలాలకు సంబంధించినటువంటి క్రైస్తవులు శనివారం పినపాక లో పాస్టర్స్ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఆ మీటింగ్ కి ముఖ్య అతిథిగా బి యస్ యస్ ఎమ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు గారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ రానున్న కాలంలో క్రైస్తవులకు అండగా ఉంటామని, హిందూ ముస్లిం క్రిస్టియన్ అందరం కూడా కలిసి ముందుకు వెళ్దామని పిలుపునివ్వడం జరిగింది. ప్రధానంగా క్రైస్తవులకు వాళ్లకు రావలసినటువంటి హక్కులు వారికి వచ్చేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 2000 మంది క్రైస్తవులు పాల్గొన్నారు. సెప్టెంబర్ ఆరో తారీకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో జరిగే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మహాసభకు క్రైస్తవులు హాజరవుతావని కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రివర్యులు శ్రీ రాందాస్ అఠావలే కి వారి సమస్యల మీద ఒక వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి ఆర్ మూర్తి, గరిడేపల్లి రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పలగాని శ్రీనివాస్ గౌడ్, ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు కొమరం హరే రామకృష్ణ, మంగపేట మండల అధ్యక్షులు సమ్మయ్య, వారితోపాటు పినపాక కరకగూడెం అశ్వాపురం మణుగూరు సంబంధించినటువంటి పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఇంటిగ్రేటెడ్ సంబంధించిన వాళ్ళు పాల్గొన్నారు.



# మన పథకాలు దేశానికే ఆదర్శం :రేగా కాంతారావు

**భద్రాచలం, సెప్టెంబర్ 2(మనం న్యూస్) :** అభివృద్ధికి మద్దతుగానే కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు,భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్ రావు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ సహ ఇతర పార్టీలకు చెందిన సుమారు 100 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని,రానున్న రోజులలో భద్రాద్రి ఆలయాన్ని మరో యాదాద్రి ఆలయంలో తీర్చిదిద్దేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి తెల్లం వెంకట్ రావు తోనే సాధ్యమని ఆయన అన్నారు.



# ఘనంగా వైఎస్ 14వ వర్ధంతి వేడుకలు

## –మహానేత వైఎస్ : ఎడవల్లి కృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02 (మనంప్రతినిధి):** స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేసిన నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, 108, 104, పోడుభుముల పట్టాలు, ఫీజ్ రియంబర్స్ మెంట్, రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇలా అనేక సంక్షమ పథకాలు ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమములో రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,ఐఎన్ టియుసి జిల్లా అద్యక్షులు జెలిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజా,చుంచుపల్లి మండల బీసీ సెల్ అద్యక్షులు సిరంగి శ్రీనివాస్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, పట్టణ మైనార్టీ నాయకులు అక్బర్,పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి,చంద్రగిరి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ టిపికి రాజీనామా చేసిన సోయం వీరభద్రం

**దమ్మపేట, సెప్టెంబర్ 2(మనం న్యూస్) :** వైఎస్ఆర్ టిపి జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం ఆ పార్టీకి రాజీనామా చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి ,పార్టీ కి కు రాజినామ చేసినట్లు తెలిపి భావోద్వేగానికి గురయ్యారు. భవిష్యత్ లో పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరి అభిప్రాయాలతో చర్చించి భావసరూప్యత కలిగిన పార్టీ చేరనున్నట్లు తెలిపారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.యస్.ఆర్ అభిమాని గా గత 20 సంవత్సరాలు నుండి వై.యస్.ఆర్ కుటుంబం కు అభిమాని గా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ టిపి పార్టీ స్థాపించక ముందు నుండి షర్మిలతో అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఐదు నెలలు నుండి పార్టీ కార్యక్రమాలకు పిలుకునివ్వకపోవటం,పార్టీ స్థబత వైయస్సార్ టిపిని పార్టీ నీ వెరే పార్టీ లో వీలినం? ప్రక్రియా దిశ గా వై.ఎస్ షర్మిల అడుగులు వేస్తున్నా సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తలెఇ పారు. అనంతరం వైఎస్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టువారిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నెట్టా రామకృష్ణ,కొనకళ్ల శ్రీనివాసరావు,పెంకి. ెంకటేశ్వర్లు,సోయం.కృష్ణ,తాటి రమణ,జల్లారపు వెంకటేశ్వర్లు,తనికెళ్ళ యేసుపాదం ,కుక్కల.సత్యవతి,బీరవెల్లి ప్రసాద్,జ ోనుబోయిన. సుబ్బారావు పాల్గొన్నారు



# ప్రజల గుండెల్లో మరణం లేని మహనీయుడు వైఎస్సార్

## – పొంగులేటి కార్యాలయంలో ఘనంగా వైఎస్ వర్ధంతి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (మనం ప్రతినిధి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి కొనియాడారు. శనివారం కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, నమ్ముకున్న వాళ్ల కోసం ఎంతవరకైనా వెళ్లే గొప్ప వ్యక్తిత్వం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిదనీ అన్నారు. అనుకున్నది సాధించడానికి ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనే ధైర్యం ఆయన నైజం. ఆయన నవ్వుతూ ఉండేవాడనీ కార్యకర్తలను కూడా నవ్వుతూ ఉండమనేవారనీ అన్నారు. సంక్షేమలో ఎన్టీఆర్ ను మరిపించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, దళితుల కోసం, విద్యార్థుల కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చి మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ కోసం 108 ,104 లాంటి సౌకర్యాలు కల్పించి ఆరోగ్యశ్రీతో అనేకమంది పేదల గుండెల్లో దేవుడుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర నాగబాబు, మైనారిటీ నాయకులు ఖలీల్, లక్కినేని సాయి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భూమి పూజ కార్యక్రమానికి హాజరైన జారే

**దమ్మపేట, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** దమ్మపేట మండలం మర్రిగూడెం గ్రామంలో, సీతారావమ్మలవారి నూతన దేవాలయం నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ హాజరయ్యారు. అనంతరం ముష్టి బండ గ్రామంలో, చీమల వారి వివాహం వేడుకకు హాజరై వధువుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేపకుంట్ల వెంకమ్మ ఎర్రగొర్ల రాధయ్య ,బుద్దా రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గెలుపు కోసం మండల నాయకుల కృషి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** పినపాకలో బిఆర్ఎస్ గెలుపు కోసం బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతే ఇరవెండి కోయగూడెం తాళ్ల గొమ్ముూరు సారపాక వివిధ గ్రామ పంచాయతీల్లో మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, యువజన సంఘం నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందచేశారు. రాబోయే ఎన్నికల్లో రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

## ఎంజెఎఫ్ మహాధర్నాను జయప్రదం చేయండి



**మణుగూరు, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** ఈనెల 6న దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జరిగే ఎం జె ఎఫ్ మహా ధర్నాను జయప్రదం చేయాలని ఎం జె ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా భద్రాద్రి జిల్లా కన్వీనర్ కనుక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు; కనుక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ ఆరో తారీఖున విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం మణుగూరు డివిజన్ కమిటీని ప్రకటించారు. డివిజన్ అధ్యక్షులుగా కొడాలి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కనుక రమేష్ ,ప్రధాన కార్యదర్శిగా పోడుతూరి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా ములకలపల్లి గోపీనాథ్, కోశాధికారిగా మచ్చ సురేష్, ప్రచారం కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్ ,కార్యవర్గ సభ్యులుగా తోకల మోహన్ రావు, దానూరి శ్రీనివాస్, అవులూరి వంశీ ,సత్రం పల్లి సారయ్య, ఇల్లందుల సురేష్, లంజపల్లి ముత్యాలరావు, శంకర్, తోకల సాయికుమార్ లను కమిటీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలో చానల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరాలతో ప్రాణాల్ని వదులుతున్న సోంపల్లి ప్రజలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయతీ లో మూడు నెలల నుండి డెంగ్యూ మలేరియా విషజరాలతో ప్రజలు తల్లడిల్లుతున్నారని సిపిఎం బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పండగ నాగేంద్రబాబుకు సంతాపం తెలియజేస్తూ ఆ కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడికి మూడు సంవత్సరాల పాప ఉందని, మళ్లీ అతని భార్య ఐదు నెలలు గర్భిణీ అని తెలిపారు. అదే గ్రామంలో గతంలో జులై నెల 31న పొందు లక్ష్మయ్య డెంగ్యూ జ్వరంతో చనిపోయాడని తెలిపారు. ఆ గ్రామాన్ని ఇంత వరకు ఎమ్మెల్యే రేగ కాంతారావు సందర్శించలేదని విమర్శించారు. వెంటనే గ్రామంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీలు బియ్యం, పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డెంగ్యూ జ్వరం తో చనిపోయిన కుటుంబాలకి పది లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నిమ్మల అప్పారావు, సాయి నాగేంద్రబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ విగ్రహానికి నివాళులర్పించిన జెడ్పీ చైర్మన్ కోరం

## ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు

**ఇల్లందు, సెప్టెంబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణం జగదాంబ సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహానికి శనివారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య పూలమాలవేసిఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య ప్రసంగిస్తూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన అనతి కాలంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకంచేసినమహానుభావుడని అన్నారు. ఆరోగ్యశ్రీ,108, ఫీజ్ రీయింబర్స్ మెంట్,ఇందిరమ్మ ఇళ్ళు,లాంటి అనేక సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలు పరచి మరణించినా కూడా ప్రతీ పేదవాని గుండెల్లో కొలువై ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస రావు,కూతురు ఐలయ్య,బొల్లి రామారావు, గందే సదానందం, ఎరసంగి వెంకన్న,బోళ్ళ



సాగర్,రావూరి సతీష్,శెట్టి రవి,శివరాత్రి ఎల్లయ్య,అమృతం కౌశిక్,ఉల్లంగి సతీష్, తదితరులు పాల్గొన్నారు...

# తిమ్మిడి నాగరాజుకు అభినందన సభ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు పి.డి.ఎస్.యూ ఓ,యూ మాజీ అధ్యక్షులు తిమ్మిడి నాగరాజుకు ప్రభుత్వ పాలన శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేటును ప్రకటించింది డెమోక్రటిక్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ దళిత్ ఉమెన్ ఇన్ తెలంగాణ స్టేట్, తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళల రాజకీయ సాధికారత మరియు ప్రజాస్వామిక భాగస్వామ్యం అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ మాజీ హెడ్ ప్రొఫెసర్, బి అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి పరిశోధన గ్రంధాన్ని సమర్పించినందుకు గాను అత్యున్నత పి హెచ్ డి డిగ్రీని ప్రకృత ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు మారుమూల గ్రామంలో నిరుపేద అట్టడుగు దళిత కులాల్లోని యాచక కులమైన బైండ్ల కులంలో(మాదిగ ఉపకులం) లో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. తన తల్లిదండ్రులు తిమ్మిడి వెంకన్న. సుభద్ర.వివిధ ప్రాంతాలకు వలస కూలీలుగా పనులకు వెళ్లేవారు. ఆ సందర్భంలో ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుకు ఆటంకం ఏర్పడినా ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా మానేయకుండా, తన బాబాయి తిమ్మిడి హనుమంతరావు ప్రోత్సాహంతో చిన్నప్పుడే సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుబ్లేడులో 5వ తరగతి వరకు పూర్తి చేశాడు. 6, 7 తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో, 8,9,10 తరగతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోకినేపల్లిలో చదివారు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలులో, ఇంటర్మీడియేట్, ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మంలో డిగ్రీ, పూర్తి చేసి అనంతరం 2012 సంవత్సరంలో పిజి ఎంట్రన్స్ పరీక్షలో ఏం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఉస్మానియా యూనివర్సిటీ 86 వ ర్యాంక్ సాదించి ఓయూ లో జాయిన్ అయ్యారు. 2016లో బిఈడి ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో చదివిన తదనంతరం 2017లో జాయిన్ అయ్యారు. తను ఎనిమిదో తరగతి చదివే రోజుల్లోనే పిడిఎస్యు కు ఆకర్షితుడై హాస్టల్ కమిటీ నాయకుడు నుండి ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా జిల్లా నాయకునిగా జిల్లా కోశాధికారిగా పనిచేస్తూ ఉన్నత విద్యకై ఉస్మానియా యూనివర్సిటీ కి వచ్చిన తర్వాత ఓయూ అధ్యక్షునిగా కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పిడిఎస్యు ఉద్యమ నిర్మాణంలో సుదీర్ఘ కాలం పాటు క్రియాశీలక పాత్ర పోషించారు. సంక్షేమ హాస్టల్ మొదలుకొని విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా సొంత గ్రామమైన బచ్చోడు గ్రామంలో ఆదివారం అబినందన ఏర్పాటు చేశారు. ఈ సభను జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో 'గ్రీన్ కలర్ డే'

**మధిర, సెప్టెంబర్ 2( మనం న్యూస్ ):**శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా 'గ్రీన్ కలర్ డే ' నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ బి. అంజన బాబు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో



స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జన నేతకు వైయస్‌కి ఘన నివాళి



**భద్రాచలం, సెప్టెంబర్ 2(మనం న్యూస్) :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,దివంత నేత, డా.వైయస్. రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతికి స్థానిక మార్కెట్ సెంటర్ నందు గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ నివాళి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలుసు నాగ సతీష్ ,బంధం శ్రీనివాస్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎన్ ఎస్ యు డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్,అంబటి మణికంఠ,వాసం వీరు,అరవింద్,సాయి,సురేష్ నాగరాజు,మహిళా కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ పందాల సరిత, కట్ట కళ్యాణి,మద్దేటి జయ, గౌరీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం ప్రత్యేక పూజలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):**



బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం బూర్గంపహాడ్ మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకొని వచ్చి నాటి నుండి నేటివరకు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అదేవిధంగా అభివృద్ధి ప్రదాతగా పేరు పొందిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ,భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతరావు మూడవ సారి విజయం సాధించాలని కోరారు. వారి గెలుపుకోసం శనివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో అదేవిధంగా మేడారం సమ్మక్క, సారలమ్మ ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సారపాక పట్టణ వైస్ ప్రెసిడెంట్ చుట్టూ ఆంజనేయులు, మండల సతీష్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న సురేష్‌కి లయన్స్ క్లబ్ ఆర్థిక సాయం

**భద్రాచలం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణానికి చెందిన సురేష్ అనే వ్యక్తికి కామెర్ల వ్యాధి తో బాధపడుతున్నట్లు, వైద్యానికి ఆర్థిక ఇబ్బంది



పడుతున్నట్లు భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి దృష్టికి రాగా వెంటనే స్పందించి వైద్య ఖర్చులకోసం 2,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ యోగి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**మధిర, సెప్టెంబర్ 2(మనం న్యూస్)**:దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహత్తరమైన కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మనీయంగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ, నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయకుమార్, సర్పంచ్ మదార్ సాహెబ్ ,సొసైటీ డైరెక్టర్ పత్తపరపు సంగయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ,పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, మాగం ప్రసాద్, ఆదిమూలం



శ్రీనివాసరావు, యన్నం కోటేశ్వరరావు, పగిడిపల్లి డేవిడ్, జాకీర్ హుస్సేన్, గౌసుద్దీన్, నూర్ మొహమ్మద్,గుండె మెడ బాలాజీ, రెంటపల్లి కోటయ్య, సురేష్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– తలసేమియా బాధితులకు అండగా రక్తదానం**



**ఏన్కూరు, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** జనసేన అధినేత,అగ్ర కథానాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు శనివారం నిర్వహించారు. పవన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలను చేశారు. తొలుత మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. తలసేమియా బాధితులకు అండగా రక్తదాన శిబిరం చేసి, 63మంది రక్తదానం చేశారు. జనసేన సైనికులు అందరూ ఐక్యంగా ఉంటూ సేవా కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారణాసి తరుణ్ కుమార్, కొలిశెట్టి నరేష్, పాపారావు, పసుపులేటి కృష్ణ, దామెర్ల అశోక్ కుమార్, దేవల నవీన్, మద్దెల పవన్ కళ్యాణ్, భాగం రవి, ముక్తి సతీష్, షేక్ యాకూబ్ పాషా, బూరుగు రాము, సతీష్, సాయి, జనసేన కార్యకర్తలు, మెగా అభిమానులు పాల్గొన్నారు

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**– కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు భానోతు విజయబాయి**

**– గంగుల నాచారంలో వాడ వాడకు విజయబాయి**

**ఏన్కూరు, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో వాడవాడకు విజయబాయి కార్యక్రమంలో భాగంగా మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో గడప గడపకి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, పోడు రైతులకు పట్టాలు వంటి సమస్యలను గ్రామస్తులు విజయబాయి దృష్టికి తీసుకువచ్చారు. సాయంత్రం విజయవాడ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేశారు. రైతు డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డెకరేషన్, రూ.4 వేల పింఛన్, తదితరాంశాలను గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సమగ్ర అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మండల నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, స్వర్ణ ప్రహ్లాద రావు, మలకం గంగులు, యలగల నర్సమ్మ, పాయం బుచ్చమ్మ, మలకం ముత్తమ్మ, వర్సా రమేష్, పూనెం రమేష్, చరప సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరపురాని మహానేత వైఎస్ఆర్

**– నివాళులర్పించిన విజయబాయి**



**ఏన్కూరు, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** మరుపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, తాళ్లూరి నరసింహారావు, మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, బండ్ల విజయ కుమారి, ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, నల్లమల శివకుమార్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, గుర్రం రవి, కుశిన్ని రోశయ్య, యూత్ అధ్యక్షుడు సాయి రోహిత్, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత వైఎస్ఆర్ కు ఘన నివాళి

**తిరుమలాయ పాలెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్)ః** జన హృదయ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, సుబ్లేడు మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయేల్ సుబ్లేడు గ్రామం లో వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో పేద,బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారి గుండెల్లో కొలువై ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించి వైఎస్ఆర్ స్వర్ణ యుగాన్ని మళ్ళీ తీసుకురావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాపని సోమయ్య, తాళ్ళ మల్లయ్య,గండమల్ల దేవయ్య,ఖ వెంకన్న, చెవగాని రామన్న,జల్లి సత్యం,గడ్డం రోషాలు,భట్టి అచ్చయ్య,భట్టి భిక్షం,పానుగంటి వీరన్న,పోలేపొంగు కన్నయ్య, బొడ వస్రం, ఏ .శ్రీరాములు, గందసిరి ప్రభాకర్,బొడ్డు ఉపేంద్రమ్మ,కంచం



కోటయ్య,చేవగాని ఉప్పలి,గండమళ్ళ ఆగష్ట్, ఐమధు,ఆర్ఎంపీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల వితరణ

**మధిర, సెప్టెంబర్ 2(మనం న్యూస్):**





భరత్ విద్యా సంస్థల అధినేత ,బిఆ ర్ఎస్ నాయకులు శీలం వెంకట రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలత మనవరాలు శీలం భరత రెడ్డి సౌజన్య (వాషింగ్టన్ డిసి) కుమార్తె చిన్నారి శీలం ఆద్రితి మూడవ జన్మదినం సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి పదివేల రూపాయల నిత్యవసర సరుకులను అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిన్నారి ఆద్రితి కి అభినందనలు తెలియ జేశారు. ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భరత్ స్కూల్ ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఐబిటి డీన్ కటిక రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా విద్యాభ్యాసం సాగించాలి

**– ప్రిన్సిపల్ మీటకోట సింహాచలం**

**కారేపల్లి, సెప్టెంబర్2 (మనం న్యూస్) ః** విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తు కోసం స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకుని, ఆ లక్ష్యాలకు అనుగుణంగా విద్యాభ్యాసాన్ని సాగించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మీటకోట సింహాచలం అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం మాట్లాడుతూ కళాశాల విద్య ప్రతి ఒక్క విద్యార్థి జీవితానికి బలమైన పునాదిగా ఉంటుందని అటువంటి కళాశాల విద్య ప్రారంభ దశలో ప్రతి విద్యార్థిని, విద్యార్థి తమయొక్క జీవితపు లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకొని ఆ లక్ష్యాలను సాధించుకునేందుకు నిబద్ధతతో కూడిన విద్యాభ్యాసం సాగించాలన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి విద్యార్థి తమ ఎదుగుదలకు ఉపయోగించుకోవాలని చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక చరిత్ర ఉందని ప్రతి సంవత్సరం మంచి ఉత్తీర్ణత శాతం కలిగిన కళాశాలగా పేరొందిందని, ఈ పేరును ప్రస్తుతం కళాశాలలో చేరుతున్న విద్యార్థినీ విద్యార్థులు కొనసాగించాలని కోరారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి.





ఈ కార్యక్రమంలో మనీశ్వర్ రావు, అధ్యాపకులు మల్లిక, జయప్రకాశ్, దుర్గాప్రసాద్, మోహన్, వనిత, పార్థసారథి, రమ, లక్ష్మీనారాయణ, యకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి కృష్ణ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించండిః ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** సత్తుపల్లి, కొత్తూరు లో ప్రజలకు మెరుగైన మంచి నీటిని అందించి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో చల్లా రవీందర్ రెడ్డి ఏర్పాటు చేసిన సాయి కృష్ణ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి ప్లాంట్ లు పెట్టుకోవడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని.. ప్రజలు కూడా శుభ్రమైన వాటర్ తాగటానికి ఉపయోగపడతాయని అన్నారు... ఆయన వెంట సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మిమున్సిపల్ చైర్మన్ మహేష్ , ఆత్మ చైర్మన్ వనమా వాసు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు.. జడ్పిటిసి కూసం పూడి రామారావు, జగ్గారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కల్నేని కాంతారావు. పెద్దిరెడ్డి పురుషోత్తం, హరికృష్ణ రెడ్డి, అమరవరం కృష్ణారావు తదితరులు ఉన్నారు.



# మెగా డీఎస్సీ వేయాలని ఎన్ఎస్‌యుఐ నిరసన దీక్ష



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** మెగా డీఎస్సీ 25 వేల పోస్టులు ఇవ్వాలని ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. వేలల్లో టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలతో తక్కువ టీచర్ పోస్టులు వేసి చేతులు దులువుకుంటోందని విమర్శించారు. ఈ నిరసన దీక్షకు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్ గౌడ్, దీపక్ , సాయి , గోవర్ధన్, కళ్యాణ్, ప్రకాంత్ రెడ్డి, కార్తీక్ , ఇబ్రహీం , పవన్, రవితేజ, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచారం

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 2(మనం న్యూస్):** సత్తుపల్లి, విరాట్ నగర్, ద్వారకాపూరి కాలనీ లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి , కౌన్సిలర్ మందపాటి పద్మ జ్యోతి ,మందపాటి ముత్తా రెడ్డి , మలిరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి , ఉడతనేని అప్పారావు , గాదిరెడ్డి సుబ్బారెడ్డి , దూదిపాల రాంబాబు , రవీందర్ రెడ్డి , మౌలాలి , కొత్తూరు కోటేశ్వరరావు , తోట గణేష్ , కిరణ్ రెడ్డి , నాగళ్ల ప్రసాద్ , నాగల రామారావు , చిల్లగుల్ల వెంకటేశ్వరరావు , బాబురావు , వీరస్వామి , పూచి గోవర్ధన్ , ఉదయ్ ,కంబంపాటి కాంతారావు , ధారావత్ నాగరాజు , మహేంద్రా భాషా , అయ్యప్ప , సురేష్ , ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** హస్నాబాదు గ్రామంలో సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హస్నాబాద్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పల్లి భాస్కరు కొత్త నాగరాజు పల్లి వెంకటేశు పల్లి రాజు పల్లి రమేష్ గోపి ఆనంద్ కృష్ణ ప్రశాంత్ గౌతమ్ వీరస్వామి హుస్సేన్ నక్క శీను రేణుక మౌనిక రాణి పాల్గొన్నారు.

# రామనుబోయిన శ్రీను మృతి తీరనిలోటు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కీర్తిశేషులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రామన బోయిన వీరస్వామి కు మారుడైన రామ న బోయిన శ్రీను శనివారం గుండెపోటుతో ఖమ్మం సురక్ష హాస్పిటల్ లో సాయంత్రం ఐదు గంటలకు చనిపోయారు. పిండి ప్రోలు గ్రామంలో తన చిన్నతనం నుండి తన తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని అదే బాటలో రాయల నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ రాయల నాగేశ్వరావు బతికి ఉన్నంతకాలం సిపిఐ ఎంఎల్ పార్టీలో కీలక సభ్యుడిగా ఉంటూ తన సేవలను పార్టీకి నిరంతరం అందజేశారు. తన తండ్రి వీరస్వామి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నాటి తెలంగాణ ఉద్యమంలో రాయల వెంకటనారాయణ అనుచరుడుగా ఉంటూ పార్టీకి సేవ చేశారు నిరంతరం కామ్రేడ్ శీను తన జీవితకాలం ఎమ్మెల్ పార్టీకి సేవ చేస్తూ తన తృదిశాస విడిచే వరకు పార్టీ సిద్ధాంతం కోసం పనిచేశారు. అలాంటి కార్యకర్తలు కోల్పోవడం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీకి తీరని లోటు ని వారికి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తోటి విప్లవ సానుభూతిపరుడు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి ఏలూరు ఆనందరావు జోహార్లు అర్పించారు



# సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గుండెపోటుతో మృతి

**తిరువలాయపాలెం సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం పిండిపోలు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామనబోయినా శ్రీను గుండెపోటుతో శనివారం మధ్యాహ్నం 4 గంటలకు మరణించారు. వారి మరణం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆయన భౌతికాయాన్ని సందర్శించి వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంతాప కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ శ్రీను నిడారంబర జీవి, స్వార్థం లేకుండా ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడ్డాడని తెలిపారు. సంతాప కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గౌరెపాటి రమేష్,, డివిజన్ నాయకులు బ్రహ్మాచారి, వీరస్వామి,అచ్చ ఉప్పలయ్యా, పేరం వెంకటేశ్వర్లు,శ్రీకాంత్ తదితరులు నివాలర్పించారు




# ఉపేందర్‌రెడ్డి మద్ది శ్రీనివాసరెడ్డి నివాళి



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 2(మనం న్యూస్) :**
ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామనికి చెందిన మిడకంటి ఉపేందర్ రెడ్డి(42) శుక్రవారం విద్యుత్ ప్రమాదానికి గురై మరణించారు. శనివారం టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి పోలేపల్లి కి వెళ్లి, ఉపేంద ర్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పాము కాటు గురైన యువజన కాంగ్రెస్ నేత

**కూసుమంచి,సెప్టెంబర్ 2(మనం న్యూస్):** కూసుమంచి గ్రామ కాంగ్రెస్ యువనాయకుడు చెన్ను.వెంకట రమణ తనకున్న వరి పొలంలో పొద్దున్నే వరికి నీళ్లు పెట్టటానికి కానీ వెళ్ళగా విష సర్పమైన పెంజర కాటుకు గురయ్యాడు. పొలం గట్ల మీద పొలానికి నీళ్లు పెట్టడం కోసం తిరుగుచుండగా ఒక్కసారిగా విష సర్పం కాటు వేసినది . వెంటనే వైద్యం కోసం ఖమ్మం తరలించగా అక్కడ వైద్యులు పాము విషం ఎక్కకుండా విషానికి విరుగుడు ఇంజక్షన్ ఇచ్చినారు. తదనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని మలక్పేట్ లో గల యశోద హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి విషయం తెలుసుకుని ,వెంటనే యశోద హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరినారు. వివిధ పార్టీ నాయకుల లురా పరామర్శించినారు. త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు.



# నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ అరెస్ట్

## వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుపడ్డ కొరియర్ భీమన్న




**చర్ల, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** చర్ల మండలం పాత చర్ల ఏరియాలో చర్ల పోలీసులు 141 సిఆర్పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో శనివారం నాడు ఉదయం నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన కొరియర్ అగారపు స్వామి అలియాస్ భీమన్న( 44) పట్టుబట్టాడు. ఎస్సీ కాలనీ, నర్సంపేట మండలం వరంగల్ జిల్లా వ్యక్తి గా గుర్తించారు. ఇతను గతంలో 2000-05 మధ్యకాలంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నర్సంపేట ఏరియా ఎల్ జి ఎస్ దళ సభ్యునిగా పనిచేసేవాడు. అప్పటి ఎల్ జి ఎస్ దళకమాండర్ కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ దళంలో పనిచేసి 2005 వ సంవత్సరంలో వరంగల్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. గత మూడు సంవత్సరాల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్, ఆజాద్ లకు కొరియర్ గా వ్యవహరిస్తూ వారికి అవసరమైన మెడిసిన్, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రాన్ని చేరవేస్తుండడంతోపాటు మావోయిస్టు దళ నాయకుల ఆదేశాల ప్రకారం వరంగల్ జిల్లా లో వ్యాపారస్తులు, కాంట్రాక్టర్ల దగ్గర నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తూ మావోయిస్టు పార్టీకి చేరవేస్తున్నాడు. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్ ఆజాద్ ల ఆదేశాల మేరకు గత సంవత్సరం మావోయిస్టు పార్టీకి పేలుడు పదార్థాలను సరఫరా చేయడం జరిగింది. ప్రస్తుతం దామోదర్, ఆజాదుల ఆదేశాల మేరకు వరంగల్ లోని ఒక కంకర మిల్లు యజమాని దగ్గర నుండి 60 వేల రూపాయలు వసూలు చేయడం జరిగింది. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన మరి కొంతమంది కొరియర్ల దగ్గర నుండి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని వీటన్నింటితో పాటు ఒక కొత్త సెల్ ఫోన్ ని నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్ ఆజాద్ లకు చేరవేయుటకు వెళుతుండగా పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఇతడు చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులతో కలిసి భద్రతా బలగాలను చంపాలనే లక్ష్యంతో ప్రెషర్ మైన్లను (2022 సంవత్సరంలో రెండు కేసులు 2023 వ సంవత్సరంలో ఒక కేసు)అమర్చిన సంఘటనలలో ప్రమేయం ఉన్నట్లుగా నిర్ధారణ అయినది. ఇతని వద్ద నుండి 60 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్ మరియు పేలుడు పదార్థాలైన 01. కార్డెక్స్ వైరు-25 మీటర్లు, 02. డీటోనేటర్స్-3, 03. జిలటిన్ స్టిక్స్ - 10 లను స్వాధీనం చేసుకోబడినది. అరెస్టు కాబడిన జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్టు నందు ఈరోజు ప్రవేశపెట్టడం జరిగింది .అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, భాగంగా ఏఎస్పీ తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సెకండ్ ఐ సి ప్రీత. చర్ల సీఐ బి. రాజగోపాల్, టి.వి.ఆర్ సూరి, ఎస్.ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

## మెడికల్ ఆఫీసర్ మోకాళ్ళ వెంకటేశ్వర్లు..

**కరకగూడెం, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కరకగూడెం సీతారామపురం గ్రామాలలో కొత్తగూడెం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వైద్యుల బృందం గ్రామంలో వరుసగా జరుగుతున్న డెంగ్యూ మరణాలపై దర్యాప్తు చేశారు. అలాగే గ్రామంలో వైద్యుల బృందం గృహ సందర్శన చేస్తూ జ్వరంతో ఉన్న వారికి ఏడుగురికి రక్త నమూనాలను సేకరించడం జరిగింది. అలాగే జ్వరంతో బాధపడుతున్న వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. గ్రామంలో నీరు నిలువ ఉన్న గుంటలల్లో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, అలాగే కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మదు, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వర రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్లా అన్సారీ, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆఫ్ మలేరియా డాక్టర్ స్పందన, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్స్, ఆశాలు పాల్గొన్నారు.



# నానునగర్ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**కారేపల్లి రూరల్, సెప్టెంబర్2 (మనం న్యూస్)**

;నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా అవసరమైన స్టేషనరీ ను శనివారం మండల పరిధిలోని నాను నగర్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విద్యతోపాటు సౌకర్యాలు ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు గొప్పగా తయారు అవుతుంది అన్నారు. ఈ విషయాన్ని గమనించిన భద్రాచలం ఐటీడీఏ పీవో విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్సిల్ ఇతర స్టేషనరీ పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంజీ, ఎస్ఎంసి చైర్ పర్సన్ భూక్యాదేవి, గ్రామ పెద్దమనిషి కస్నా నాయక్, అంగన్వాడీ టీచర్ బి కళావతి, ఉపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లి మండలంలో ఎంఎల్ఏ విస్తృత పర్యటన



**ఇల్లందు, సెప్టెంబర్ 02 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శనివారం టేకులపల్లి మండలంలోని శంభుని గూడెం, చంద్రు తండా, కొత్త తండా , బొమ్మనపల్లి, బిల్లుడు తండా, చింతోని చిలుక, సంపత్ నగర్, లచ్చగూడెం, కిష్టారం, ఒడ్డుగూడెం, రాజారామ్ తండా, రామచంద్ర పేట, బోడు,పెట్రంచిలక, ఎర్రాయి గూడెం , మొక్కంపాడు, బద్దుతండా, పలుగ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తు గ్రామాలలో సీసీ రోడ్లు, బీటి రోడ్లు,పలు అభివృధి పనులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే...రాజ మార్గం

**– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి**

**–9 వరకు జరుగుతున్న 'జాతీయ లోక్ అదాలత్'ను సద్వినియోగం చేసుకోండి**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 02 (మనం ప్రతినిధి) :**

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి పిలుపునిచ్చారు. 'జాతీయ లోక్ అదాలత్' సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 9 వ తారీఖు వరకు కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, భద్రాచలం కోర్టులలో 'నేషనల్ లోక్ అదాలత్' సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.;అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు సంబంధించిన ప్రజలకు మందలపల్లి గ్రామంలో ఈ నెల 6 తేదీన న్యాయాధికారులు అందుబాటులో ఉంటారని తెలియజేసారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని అన్నారు. కేసును బట్టి 50 రూపాయల నుండి 1000 రూపాయల వరకు జరిమానా చెల్లించి తమపై ఉన్న కేసులను మాఫీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమని తెలియజేసారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.ఈ రెండు రోజులపాటు జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ కేసులు 130, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 340, ఈ-పెట్టీ కేసులు 380 కేసులు పరిష్కారమయ్యాయని వెల్లడించారు.

# ఓటర్ నమోదు శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం...

## కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 2(మనం ప్రతినిధి):** ఓటర్ నమోదు శాతంను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు.శనివారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ జాబితా పై హైదరాబాదు నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు ఇతర ఎన్నికల అధికారులు సర్ఫరాజ్, లోకేష్ కుమార్ లు జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఓటర్ల జాబితాకు స్పెషల్ క్యాంపెయిన్స్ చేపడుతున్న మనీ రోజువారి నివేదికలు తీసుకుంటున్నామన్నారు.ఓటర్ నమోదు కార్యక్రమాలపై గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నామని మొబైల్ వాహనం ద్వారా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రదర్శింపజేస్తూ ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. స్వీప్ కార్యక్రమాలను చేపడుతున్నామని కళాశాలల వారీగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఓటు నమోదుకు కృషి చేస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఓటర్ నమోదు క్యాంపెయిన్ను పర్యవేక్షిస్తున్నామన్నారు.18 సంవత్సరాల ఓటర్లు నమోదు చేసేందుకు మృతుల ఓటర్ల ధ్రువీకరణ పత్రం ప్రాతిపదికగా కాకుండా గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలిస్తూ పెన్షనర్ల నివేదికను పరిశీలిస్తూ సంబంధిత పూర్తి సమాచారంతోనే చర్యలు తీసుకుంటున్నామన్నారు .80 సంవత్సరాలు దాటిన ఓటర్లు ను గుర్తిస్తున్నామని దివ్యాంగుల ఓటర్లు సమగ్రంగా పరిశీలించడం జరుగుతున్నదని, మార్కింగ్ కూడా చేపడుతున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్ స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు సైదులు ఇమ్మానియేల్ సునీల్ రెడ్డి ఎన్నికల విభాగం అధికారులు పవన్ శ్యామ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల దరఖాస్తులను స్వీకరించిన వెంటనే ఆన్లైన్ చేయాలి : కలెక్టర్



**మహబూబాబాద్, సెప్టెంబర్, 2(మనం ప్రతినిధి):** ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు పొందడం కోసం సమర్పించిన దరఖాస్తులను వెంటనే యాప్ లో ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఓటుహక్కు దరఖాస్తుల స్వీకరణ కొరకు మండల పరిషత్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపు ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును సిబ్బందిని ఆడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు కొరకు స్వీకరిస్తున్న దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు...18 సంవత్సరంల ఓటర్లు, దివ్యాంగుల ఓటర్లే, మృతుల ఓటర్లు, 80 సంవత్సరములు దాటిన ఓటర్లపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ఉన్నదా లేదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని తెలియజెప్పాలన్నారు.దరఖాస్తు ఫారంలో స్వీకరించడంతోనే ఈ యాప్ లో నమోదు చేయాలని, జాప్యం చేయారాదన్నారు. ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు వారంలోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.దివ్యాంగుల ఓటర్లు మార్కింగ్ చేయాలని, నిర్ధారణ చేసుకునేందుకు దివ్యాంగుల పెన్షనర్ల నివేదిక పరిశీలించుకోవాలన్నారు.సంబంధిత పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యుల ఓటర్లుగా అదే ప్రాంతంలోని మరొక పోలింగ్ కేంద్రంలో నమోదు చేయాలన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓటర్లు అదే పోలింగ్ కేంద్రానికి 2కి.మీ.పరిధిలోపు ఉండాలన్నారు. ఓటు హక్కు నమోదు కాకుండా ఎవరూ ఉండరాదని పోలింగ్ కేంద్రం వారీగా ఇంటింటికి వెళ్లి పరిశీలించుకోవాలన్నారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ ఇమ్మనియేల్, రెవెన్యూ సిబ్బంది అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## – నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, సెప్టెంబర్ 2( మనం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తొర్రూరు మాజీ వార్డు సభ్యుడు జంజీరాల మనోహర్- శ్రావణి దంపతులతో పాటు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగ పంపెందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నేటి వరకు గ్రామాలలో వైద్య విద్య రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు చెవిటి సధాకర్, చిత్తలూరి శ్రీనివాస్, బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి, కుశాల్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# జనం గుండెల్లో నిలిచిన సంక్షేమ శ్రామికుడు వైఎస్ఆర్

**గార్ల, సెప్టెంబర్ 02(మనం న్యూస్):** దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచి అనేక పథకాలకు రూపకల్పన చేసిన వ్యక్తి వైఎస్ఆర్ అని, ఏ పథకం ప్రవేశపెట్టినా అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరేలా పాలన సాగించారని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ లో గల వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కోసం చివరి శ్వాస వరకు పాటుపడిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. ఏ ఆపద వచ్చినా పేదలకు ప్రభుత్వం అండగా ఉందనే భరోసా కల్పించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, 108 సేవల ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించారని అన్నారు.వృద్దులకు పింఛన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించి ఉన్నత చదువులను ప్రోత్సహించారని, విజన్ తో హైదరాబాద్ చుట్టూ ఓఆర్ఆర్ నిర్మించిన మహానేత వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ఎక్స్ ప్రెస్ వే నిర్మించి రవాణా సదుపాయాలు మెరుగు పర్చారన్నారు. గోదావరి జలాలను హైదరాబాద్కు తీసుకొచ్చి తాగు నీరందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జలయజ్ఞం పేరులో ప్రాజెక్టులు నిర్మించి లక్షల ఎకరాలకు సాగు నీరు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మండా రాము గౌడ్,చిలకబాబు, జవ్వాజి శ్రీనివాస్, పృద్వినాయక్, మెరుగు వినోద, అనుముల గంగా, భూక్య సురేష్, ఎర్రగడ్డ శ్రీనివాస్ , మాలోత్ రామారావు, మలోత్ రాహుల్, బీమా నాయక్,సురేందర్,వశ్యా నాయక్, గోసు నగేష్, రజిత, దేవరాజ్ , అలాగే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు



**తొర్రూర్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** పట్టణంలోని శ్రీ కృష్ణ మందిరములో జరుగుతున్న శ్రావణమాసం ఉత్సవాలలో భాగంగా శనివారం జరిగిన శోభయాత్రలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సతీమణి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్- పర్సన్ శ్రీమతి ఉషా దయాకర్ రావు. తొర్రూరు పట్టణ ప్రధాన వీధుల్లో నిర్వహించిన శోభాయాత్ర అనంతరం ఆలయంలో జరిగిన కలశ పూజలో పాల్గొని, కృష్ణ భగవానుడికి నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శోభాయాత్రలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు , తొర్రూర్ మండలం మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్ ,కుర్ర శ్రీనివాస్, తొర్రూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పసుమర్తి శాంత,కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ మరిపెడ జోనల్ స్థాయి సమావేశం

**మరిపెడ, సెప్టెంబరు 2(మనం న్యూస్):** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సీతరాంపురంలో జరిగిన 67వ, ఎస్జీఎఫ్ మరిపెడ జోనల్ స్థాయి సమావేశం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డీఎస్వీఎన్ మాధవి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి మూడు మండలాలు మరిపెడ, చిన్నగూడూర్, నర్సింహాల పేట నుండి వ్యాయమ విద్యా ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు డీఎస్ శంకర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా సెప్టెంబర్ 20వ తేదీలోపు మరిపెడ్ జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను నిర్వహించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ క్రీడల్లో మూడు మండలాల నుంచి సుమారుగా 450 మంది క్రీడాకారులు 17 సంఛల లోపు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ బాయ్స్, బాలికలు, అదే విధంగా 14 సంఛల లూపు కవడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ లో బాలురు, బాలికలు పాల్గొంటారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా వ్యాయయ విద్యా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తూనం పుష్పాలీలా, తులసి పద్మావతి, శ్రీనివాస్, రాజాకుమారి, వెంకటరెడ్డి, రవీందర్, మల్లయ్యా, రాంబాబు, వెంకన్న, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.